




సచివాలయాల్లో ప్రజాసమస్యలు పరిష్కారం

ప్రజాశక్తి-నెల్లూరు: ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం కలెక్టరేట్ వరకు రాకుండా, స్థానిక సచివాలయాల పరిధిలోనే పరిష్కార మార్గం చూపించాలని కలెక్టర్ కెవిఎన్ చక్రధర్ బాబు సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం కార్పొరేషన్ పరిధిలోని రామలింగాపురం 19,19/1 సచివా లయాలను నగర కమిషనర్ హరితతో కలిసి కలెక్టర్ తనిఖీ చేసి ప్రజలకు అందుతున్న ప్రభుత్వ సేవలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా సచివాలయ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. సచివాలయ సిబ్బంది క్రమశిక్షణతో పనిచేసి ఎటువంటి దరఖాస్తులు పెండింగ్ లేకుండా సత్వరం పరిష్కరిం చాలన్నారు. ఓటర్ కార్డుల్లో తప్పులు, డోర్ నెంబర్ల మార్పు, పోలింగ్ స్టేషన్ల వారీగా జాబితాను సక్రమంగా తయారు చేయాలన్నారు.


మాట్లాడుతున్న కలెక్టర్

విద్యాశాఖ అధికారులే బాధ్యతలు తీసుకోవాలి


రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, తదితరులు

ప్రజాశక్తి-నెల్లూరు: ఓవెల్ పాఠశాల నిర్వహణ బాధ్యత విద్యాశాఖ అధికారులు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. మంగళ వారం పలు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో స్థానిక జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో ఓవెల్ పాఠశాలలో విద్యార్థినిపై జరిగిన లైంగిక దాడిని ఖండిస్తూ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిం చాయి. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు మాట్లాడుతూ ఘటనకు కారణమైన యాజమాన్యం డైరెక్టర్ పై క్రిమినల్ కేసులు పెట్టాలన్నారు. ఈ విద్యా సంవత్సరం ఆ స్కూల్లో చదువుతున్న 900 మంది విద్యార్థులు విద్యార్థులకు చదువుకు ఆటంకం కలుగకుండా పూర్తిగా విద్యాశాఖ అధికారులు ఆల్టర్నేటివ్ స్కూల్లో జాయిన్ చేసి విద్యార్థులకు న్యాయం జరగకుండా చూడాలన్నారు. జిల్లాలో అనేక స్కూళ్లలో ఇలాగే కనీసం క్వాలిఫైడ్ టీచర్లు లేకుండా ఇష్టాను సారంగా ఎవరిని పడితే వారిని ఉపాధ్యాయులుగా నియమించుకొని విద్యాభోధన చేసే పరిస్థితి నెలకొందని, ఇప్పటికైనా స్కూల్ యాజమాన్యాలు విద్యార్థుల పట్ల నైతికంగా ఉండాలని తెలియజేశారు. బాధితుల కుటుంబాన్ని కనీసం రూరల్ శాసనసభ్యులు వెళ్లి పరా మర్శింకపోవడం దారుణమన్నారు. కార్యక్ర మంలో జిల్లా కార్యదర్శి మస్తాన్, పిడిఎస్‌యు రూరల్ అధ్యక్షుడు ఫారుక్, ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక హోదా జేఏసీ నాయకులు ఆదిత్య సాయి, ఎఐఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి చైతన్య, పౌర హక్కులసంఘం నాయకులు వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు కిరణ్, ఎస్ఎఫ్ఐ నాయకులు అశోక్, తదితరులు పాల్గొన్నారు.

కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ

స్థానిక పొదలకూరు రోడ్డు ప్రాంతంలోని ఓవెల్ 14 స్కూలు ఘటనపై బైకు రోడ్డు సెంటర్ నుండు ప్రజా సంఘాల ఆధ్వర్యంలోకొవ్వొత్తులతో నిరసన ర్యాలీ చేపట్టారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ పొదలకూరు రోడ్డు తెలుగు కాలనీ వద్దగల ఓవెల్ స్కూల్లో 9 ఏళ్ల విద్యార్థినిపై ఆ స్కూలు పీఆర్వో గత ఆరు నెలల నుంచి లైంగిక వేధింపులు చేస్తూ అమ్మాయిని మానసికంగా హింసిస్తూ లైంగిక దాడికి పాల్పడటం అమానుషమన్నారు. ఓవెల్ స్కూలు గుర్తింపును రద్దుచేసి ప్రభుత్వం ఆధీనంలోకి తీసుకొని నడపాలని విద్యార్థినులకు మహిళా ఉద్యోగులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. స్కూల్ యాజమాన్యాన్ని ప్రిన్సిపల్ ను అరెస్టు చేసి ఈ కేసులోని నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు. బాధితురాలికి పూర్తి వైద్యం ప్రభుత్వం అందించి 50 లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని ప్రజాసంఘాలు డిమాండ్ చేశాయి.కార్యక్రమంలో సిపిఎం రూరల్ కార్యదర్శి బత్తల కష్ణయ్య ,మహిళా సంఘం రూరల్ అధ్యక్ష కార్యదర్శులు వరలక్ష్మి ,షాహినా బేగం, డివైఎఫ్ఐ రూరల్ కార్యదర్శి కండె కోటేశ్వరరావు, ప్రసాద్, సిపిఎం రూరల్ కమిటీ సభ్యులు కొండ ప్రసాద్, ఖలీల్, శంషాదాక, ఐద్వా నాయకులు రమక్క, జాకిర తదితరులు పాల్గొన్నారు


నెల్లూరు రూరల్ ప్రాంతంలో కొవ్వొత్తులతో నిరసన తెలుపుతున్న ఐద్వా, డివైఎఫ్ఐ, సిపిఎం నాయకులు



మాట్లాడుతున్న కలెక్టర్ చక్రధర్‌బాబు

పిల్లల భవిష్యత్తుకు బంగారు బాట

ప్రజాశక్తి-నెల్లూరు: తల్లిదండ్రులు లేని లోటు తెలియనీయకుండా పిల్లలు అనుకున్నది సాధించే దిశగా వారి భవిష్యత్తును తీర్చిదిద్దాలని కలెక్టర్ కె వి ఎన్ చక్రధర్ బాబు సంరక్షకులను కోరారు. మంగళవారం నగరంలోని జిల్లా పరిషత్ నూతన సమావేశ మందిరంలో బాలల దినోత్సవం సందర్భంగా ఐ సి డి ఎస్ ఆధ్వర్యంలో కోవిడ్ కారణంగా తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలతో పిఎం కేర్స్ ఫార్ చిల్డ్రన్ పథకం కింద ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా తొలుత కలెక్టర్ పిల్లలందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పాఠశాలలకు సక్రమంగా వెళుతున్నారా లేదా బాగా చదువుకుంటున్నారా లేదా సంరక్షకులు బాగా చూసుకుంటున్నారు లేదా భవిష్యత్తులో ఏమి అవుదామని అనుకుంటున్నావు అని పిల్లలను వారి బాగోగులు అడిగి తెలుసు కున్నారు. ఏమైనా సమస్యలు ఉంటే చెప్పాలని కలెక్టర్ కోరారు. కొందరు పిల్లలు తెలియజేసిన చిన్న చిన్న సమస్యలను పరిష్కరిస్తామని కలెక్టర్ వారికి హామీ ఇచ్చారు. వారి భవిష్యత్తుకు భరోసా నిచ్చి వారిలో మనోధైర్యాన్ని నింపారు. లక్ష సాధన దిశగా వారిలో చైతన్యాన్ని కలిగించారు. తమ పట్ల ఇంతగా శ్రద్ధ వహిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కలెక్టర్‌కు ఈ సందర్భంగా పిల్లలందరూ తమ కతజ్ఞతలు తెలిపారు.24 మంది పిల్లలు జిల్లాకు చాలా ముఖ్యమని తెలిపారు. కోవిడ్ బారిన పడి తల్లిదండ్రులు కోల్పోయిన పిల్లల బాధ తీర్చలేనిదని సాధ్యమైనంతవరకు ఆ బాధను మర్చిపోయేలా సంరక్షకులు కషి చేయాలన్నారు. కార్యక్రమంలో సహాయ కలెక్టర్ విద్యాధరి, ఐసిడిఎస్ ఇన్‌చార్జి పీడీ శ్రీమతి సౌజన్య ,జిల్లా బాలల సంరక్షణ అధికారి సురేష్ కుమార్, డి ఎం అండ్ హెచ్ ఒ డాక్టర్ పెంచలయ్య, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి కనకదుర్గ భవాని, సంక్షేమ కమిటీ సభ్యులు మాధవి, నిహారిక, శ్రీనివాసులు పిల్లలు, సంరక్షకులు పాల్గొన్నారు.

కేంద్రసహకార బ్యాంకు సంస్థకు 'ఎ'గ్రేడ్

ప్రజాశక్తి-నెల్లూరు :సహకార సంఘాల బలోపేతానికి జిల్లా కేంద్ర సహకార బ్యాంకు సంస్థ చేపడుతున్న సంస్కరణలతో రాష్ట్రంలోనే నెల్లూరు కేంద్ర సహకార బ్యాంకు సంస్థకు "ఎ" గ్రేడ్ రావడం జిల్లాకే గర్వకారణమని కలెక్టర్ కెవిఎన్ చక్రధర్ బాబు కొనియాడారు. మంగళవారం స్థానిక గాంధీ బొమ్మ సమీపంలోని కేంద్ర సహకార బ్యాంకు సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన 69వ అఖిలభారత సహకార వారోత్సవాలకు కలెక్టర్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహకార ఉద్యమానికి గొప్ప చరిత్ర ఉందని, స్వాతంత్ర్య సమరయోధులకు ఆర్థిక సహకారం అందించిన ఘనత సహకార సంఘాలకే దక్కిందన్నారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల్లో జిల్లా సహకార బ్యాంకు భాగస్వామ్యం కావాలని, జగనన్న ఇళ్ల నిర్మాణ లబ్ధిదారులకు రుణాలు అందిం చి వారిని ప్రోత్సహించాలని,రానున్న వ్యవసాయ సీజన్లో రైతులకు విరివిగా రుణాలు మంజూరు చేయాలన్నారు. ధాన్యం సేకరణకు సంబంధించి రైతులకు మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఏ కార్యక్రమం చేపట్టినా ప్రతి ఒక్కరూ సమష్టిగా ముందుకు వస్తున్నారని, కరోనా సమయంలో ప్లాస్మా వితరణ చేసి దేశంలోనే నెల్లూరును ప్రథమ స్థానంలో నిలపడం ఇందుకు నిదర్శనం అన్నారు. సహకార శాఖ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా 4000 మొక్కలను నాటేందుకు ముందుకు రావడం హర్షించదగ్గ విషయం అన్నారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని సూచించారు. తొలుత బ్యాంకు ప్రాంగణంలో మొక్కలు నాటిన కలెక్టర్, అనంతరం సహకార వారోత్సవాల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి తిరుపాల్ రెడ్డి, ఎన్డీసీసీ బ్యాంకు సీఈవో శంకర్ బాబు, నాబార్డ్ డిడిఎం రవిసింగ్, మత్స్య శాఖ జాయింట్ డైరెక్టర్ నాగేశ్వరరావు, జిల్లాలోని సహకార సంఘాల సభ్యులు, రైతులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ చక్రధర్‌బాబు

భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తాం

ప్రజాశక్తి-నెల్లూరు: శ్రీ దామోదరం సంజీవయ్య థర్మల్ విద్యుత్ పరిశ్రమలో విధుల నుంచి తొలగించిన ఉద్యోగి కె.రవిని తక్షణమే పనుల్లోకి తీసుకోవాలని ఎపి జెన్కో జేఏసి నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం ఏపీ జెన్కో జేఏసీ నాయకులు నగరంలోని డాక్టర్ రామచంద్ర రెడ్డి భవన్లో పరిరక్షణ కమిటీ కన్వీనర్ ఎం.మోహన్ రావు, గోగుల శ్రీనివాసులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జెన్కో ప్రయివేటీకరణ, అకారణంగా విధుల నుంచి తొలగించిన కార్మికులను పనుల్లోకి తీసుకోవాలని, భూ నిర్వాసితు లకు కాంట్రాక్ట్ కార్మికుల రెగ్యులరైజేషన్ తదితర సమస్యలపై చర్చించారు .పరిరక్షణ కమిటీలోని అన్ని రాజకీయ పార్టీలు, ట్రేడ్ యూనియన్లు ,ప్రజాసంఘాల, జెన్కో జేఏసీ సంయుక్త సమావేశం నిర్వహించి భవిష్యత్తు కార్యాచరణను రూపొం దిస్తామని తెలియజేశారు. జేఏసీ నాయకులు సిహెచ్. ఆదిశేషయ్య, ఎ.అనిల్, నక్క మోహన్ రావు, నాగార్జున, కోటేశ్వరరావు, శోభన్‌బాబు, పి.వెంకటేశ్వర్లు, పి ధనుంజయ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న పరిరక్షణ కమిటీ కన్వీనర్ ఎం.మోహన్ రావు,

రహదారి భద్రతపై అవగాహన


ప్రజాశక్తి-కందుకూరు: నెల్లూరు ఉప రవాణా కమిషనర్ బి.చందర్ ఆదేశాల మేరకు కందుకూరు మోటార్ వాహనాల తనిఖీ అధికారి ఎస్.కె ఎం.డి రఫీ, సి.హెచ్ రాంబాబు, మోటార్ వాహనాల తనిఖీ అధికారి, ఎన్ఫోర్స్మెంట్, నెల్లూరు వారి ఆధ్వర్యంలో కందుకూరు ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం రహదారి భద్రత పై అవగాహన సదస్సు జరిగింది. కందుకూరు మోటార్ వాహనముల తనిఖీ అధికారి ఎస్.కె ఎం.డి రఫీ మాట్లాడుతూ రహదారి భద్రత గురించి విద్యార్థులు అవగాహన కలిగిఉండాలని కోరారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహన పత్రములను చెల్లుబాటులో ఉండే విధంగా చూసుకోవాలన్నారు. ప్రతి వాహనదారుడు లైసెన్స్ తీసుకుని వాహనం నడపాలన్నారు. అదేవిధంగా మోటారు సైకిల్ నడుపు వారు హెల్మెట్ ధరించాలన్నారు. కారు నడుపువారు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించవలెనని, మద్యం సేవించి వాహనం నడుపరాదని, నిర్లక్ష్యంగా, పరిమితికి మించిన వేగంతో వాహనాలను నడుపరాదని తెలిపారు. అదేవిధంగా రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు అందుబాటులో ఉన్న ప్రతి ఒక్కరూ మానవతా దక్పధంతో స్పందించి వారికి సహాయం చేయాలని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సి. హెచ్ రవి కుమారు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వాహనాల తనిఖీ అధికారి ఎస్.కె ఎం.డి రఫీ

బిసి సాధికార సమితి పార్లమెంట్ కన్వీనర్‌గా 'పసుపులేటి' నియామకం

ప్రజాశక్తి-కందుకూరు: తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార సమితి నెల్లూరు పార్లమెంట్ కన్వీనర్‌గా పట్టణానికి చెందిన పసుపులేటి శ్రీనివాసరావు నియమితులయ్యారు. నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు, శ్రీనివాసరావుకు మంగళవారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ పార్టీలో కష్టపడ్డ వారికి ఎల్లప్పుడూ గుర్తింపు ఉంటుందన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు బీసీల కోసం అనేక అభివద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని గుర్తు చేశారు. పదవులు చేపట్టిన వారంతా నిరంతరం ప్రజల మధ్య తిరుగుతూ, పార్టీ అభివద్ధికి కషి చేయాలని సూచించారు. అనంతరం శ్రీనివాసరావు, ఇంటూరి నాగేశ్వరరావుని శాలువాతో సత్కరించి, తనను పదవిలో నియమించేలా కషి చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో బీసీ నాయకులు నాయుడు హరిబాబు, యర్రంశెట్టి కోదండరామయ్య, పసుపులేటి ప్రవీణ్ కుమార్, జక్కుల హరి, పెద్దకత్తుల రవి తదితరులు పాల్గొన్నారు.


నాగేశ్వరరావును సత్కరిస్తున్న బిసీ నాయకులు

జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాశక్తి-ఉలవపాడు: 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం ఉలవపాడు శాఖా గ్రంథాల యంలో పుస్తక ప్రదర్శన నిర్వహిం చారు. విద్యార్థులు గ్రంథాల యంలోని విజ్ఞాన సంపదను తిలకించారు. గ్రంథాలయంలో చాలా మంచి పుస్తకాలు ఉన్నాయి. ప్రతి ఆదివారం గ్రంథాలయాన్ని ఉపయో గించు కుంటామన్నారు.అనంతరం గ్రంథ పాలకుడు డి.కోటేశ్వరరావు మాట్లాడుతూ రేపటి నుంచి జరిగే వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలలో గెలుపొందిన విజేతలకు వారోత్సవాల ముగింపు రోజు 20వ తేదీన బహుమతులు అందజేస్తామని తెలిపారు.



జగనన్న స్వచ్ఛ సంకల్పం

ప్రజాశక్తి-ఉలవపాడు: స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జగనన్న స్వచ్ఛ సంకల్పం తాగునీటి సరఫరా, ఇంటిపన్నుల వసూలు, సచివాలయ ద్వారా అందించు పౌర సేవలపై మంగళవారం సమావేశం నిర్వహించారు. సదరు సమావేశానికి డిపిఒ ఎం.ధనలక్ష్మి, డివిజనల్ పంచాయతీ అధికారి కె.కష్ణ మోహన్, డివిజనల్ అభివద్ధి అధికారి పి.పద్మజ, మండల పరిషత్ అభివద్ధి అధికారి ఎల్. చెంచమ్మ, ఉలవపాడు, లింగసముద్రం మండలా లకు సంబంధించిన పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

డిగ్రీ సెమిస్టర్ ఫలితాల్లో కృష్ణచైతన్య యూనివర్సిటీ ఫస్ట్

ప్రజాశక్తి-నెల్లూరు: విక్రమ సింహపురి యూనివర్సిటీ విడుదల చేసిన 3వ సెమిస్టర్ ఫలితాల్లో కష్ణచైతన్య కళాశాల విద్యార్థులు అన్ని కోర్సులలోను, గ్రూపులలోను యూనివర్సిటీ టాప్ మార్కులు సాధించి విజయదుంధుభి మ్రోగించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్స్ డాక్టర్ ఆర్.వి.కష్ణారెడ్డి, పి.చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ మా విద్యార్థులు బి.ఎస్.సి., బి.కాం., బి.బి.ఏ., బి.సి.ఏ., 3వ సెమిస్టర్ యూనివర్సిటీ టాప్ మార్కులు సాధించారని తెలియజేశారు..అనంతరం కళాశాల డైరెక్టర్స్ మాట్లాడుతూ 9 మంది విద్యార్థులకు 99శాతం పైగా మార్కులు, 22 మంది విద్యార్థులకు 98శాతం పైగా మార్కులు, 156 మంది విద్యార్థులకు 95శాతం పైగా మార్కులు, 507 మంది విద్యార్థులకు 90శాతం పైగా మార్కులు, 1050 మంది విద్యార్థులు 75శాతం పైగా మార్కులు సాధించి యూనివర్సిటీ స్థాయిలో కృష్ణచైతన్య కళాశాల విద్యార్థులు అగ్రస్థానంలో నిలిచారు. ఎప్పటికప్పుడు విద్యార్థులకు సాంకేతికపరమైన అంశాలను విశదీకరిస్తూ నిరంతర పర్యవేక్షణతో ఇంతటి ఘనవిజయాలను సొంతం చేసుకోగలి గామని ఆనందం వ్యక్తం చేశారు. మా విద్యార్థులు విద్యతో పాటు స్పోర్ట్స్, సామాజిక సేవాకార్యక్రమాలు, బహుళజాతి కంపెనీలలో ఉద్యోగాలు సాధించటం ఒక్క "కష్ణచైతన్య విద్యాసంస్థలు" కు మాత్రమే సాధ్యమన్నారు.కార్యక్రమంలో డీన్ బి.సుధారాణి,అడ్మిన్ డీన్ సి. రామాంజనేయులురెడ్డి, ప్రిన్సిపల్ ఎస్.నాగయ్య, వైస్.ప్రిన్సిపల్స్ అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న డైరెక్టర్లు

క్రీడా సామగ్రి అందజేత

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు: తాను ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థినేనని అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ షేక్. గౌస్ పేర్కొన్నారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని సౌత్ ఆములూరు ప్రాథమికోన్నత పాఠశాలకు సుమారు రూ.20 వేల క్రీడా సామగ్రిని మేదరమిట్లలో హెల్త్ డిపార్ట్మెంట్లో సీనియర్ అసిస్టెంట్ షేక్. పెద మస్తాన్ వలి జ్ఞాపకార్థంగా అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు షేక్. అహ్మద్ బాషా అధ్యక్షతన జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమం లో ఉపాధ్యాయులు ఎ. సుభాషిణి, కె.వసంత లక్ష్మి, చైర్మన్ స్వాతి తదితరులు పాల్గొన్నారు.

నిందితుడు అరెస్టు

ప్రజాశక్తి-నెల్లూరు :బాలాజీనగర్ పోలీసు స్టేషన్ పరిధిలోకొన్ని రోజులుగా ఇళ్లలో దొంగతనాలు చేసి తప్పించుకొని తిరుగుతున్న దాసరి రాజేంద్ర అను నిందితుడిని పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. నగర డిఎస్‌పి డి.శ్రీని వాసులు రెడ్డి తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఎస్‌పి సిహెచ్ విజయ రావు ఆదేశాల మేరకు నగర డిఎస్‌పి పర్యవేక్షణలో బాలాజీనగర్ ప్రాంత ంలో దొంగతనాలను నిలువరిం చేందుకు బాలాజీనగర్ పోలీసు స్టేషన్ ఎస్ఐ కె.భోజ్యా తన సిబ్బందితో దర్యాప్తు ప్రారంభించారన్నారు.ఈ క్రమంలో హరినాథపురం ప్రాంతంలో మానస హోటల్ ఎదుట అనుమానాస్పదంలో తిరుగుతున్న దాసరి రాజేంద్ర అదుపులోకి తీసుకొని విచారణ చేపటా ్టమన్నారు. పోలీసుల విచారణలో నిందితుడు సెంట్రింగ్, కార్పెంటరీ పని చేస్తు మద్యానికి అలవాటుపడటం, జల్సాలకు అవసరమైన నగదు కోసం తాళాలు వేసి ఉన్న ఇళ్లను పగలు గుర్తించి వాటిని పగలగొట్టి దొంగతనానికి పాల్పడేవారన్నారు. ఈ విధంగా దొంగతనాలు చేసిన 100 గ్రాముల బంగారు ఆభరణాలు, 150 గ్రాముల వెండి సొత్తును స్వాధీనం చేసుకున్నామన్నారు.ఈ నిందితుడిపై ఇప్పటికే వేదాయపాళెం, రూరల్ పోలీసు స్టేషన్‌లో కేసులు నమోదైఉన్నాయన్నారు. నిందితుడిని అరెస్టు చేసేందుకు, చోరీ సొత్తును రికవరీ చేసేందుకు ప్రతిభను కనపరిచిన సిఐ కె.రాములు నాయక్, ఎస్ఐ భోజ్యా, ఏఎస్ఐ కె.వేంకటేశ్వర్లు, హెడ్‌కానిస్టేబుల్స్ సుధాకర్, శివకుమార్, కానిస్టేబుల్స్ తిరుపతి, పార్థసారథి, సతీష్, ప్రభాకర్, లాజర్‌లను అభినందించారు.


మాట్లాడుతున్న నగర డిఎస్‌పి

ఆర్‌బికెలు పరిశీలన

ప్రజాశక్తి-కందుకూరు: గుడ్లూరు, ఓగూరు ఆర్బికెలను ఏపీఎంఐపి. ప్రాజెక్టు డైరెక్టర్ బి .శ్రీనివాసులు మంగళవారం పరిశీలించారు. నియోజకవర్గ పరిధిలో డ్రిప్, స్ప్రింక్లర్లు 6,500 హెక్టార్లు లక్ష్యంగా ఉన్నదన్నారు. వీటి ఏర్పాట్లకు ఏడు కంపెనీలు పనిచేస్తున్నాయని తెలిపారు. ఇప్పటికే 5500 హెక్టార్లు రిజిస్టర్ అయ్యాయి. 5ఎకరాల లోపు ఉన్న రైతులు 90. శాతం సబ్సిడీ ,10 ఎకరాలు పైన ఉన్న రైతులకు 70శాతం సబ్సిడీతో డ్రిప్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఆర్‌బికెల ద్వారా రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. నాన్ సబ్సిడీ చెల్లించిన వెంటనే రైతుల చరవాణిలకు మెసేజ్ వస్తుందని, డబ్బులు ఫోన్‌పే,గూగుల్‌పే ద్వారా చెల్లిం చేటువంటి వెసులుబాటు ఉందని చెప్పారు.

షాప్ రూములకు వేలం

ప్రజాశక్తి-కందుకూరు: కందుకూరు పురపాలక సంఘ పరిధిలోని పామూరు రోడ్డు వద్ద ఉన్నా ఎన్‌టిఆర్ జంక్షన్ వద్ద ప్రభుత్వాస్పత్రి ఎదురుగా గల పురపాలక సంఘ స్థలం గుడ్ విల్ ఆక్షన్ కింద నూతనంగా నిర్మించబడుచున్న షాపింగ్ కాంప్లెక్స్ లో కౌన్సిలు తీర్మానం నెం. 100 తేదీ 06.10.2022 ననుసరించి రద్దు చేయబడిన షాపు రూము నెం : 4, 10, 12, 13, 14, 15, 16 జనరల్ కేటగిరీలకు గజిట్ నోటిఫికేషన్ నెంబర్ 39 తేదీ 28.04.2022లో పొందుపరిచిన షరతులకు లోబడి గుడ్ విల్ ఆక్షన్ కింద తిరిగి బహిరంగ వేలం ద్వారా లీజునకు కేటాయించుటకు ఈ నెల19న ఉదయం 11.00 గంటలకు పురపాలక సంఘ కార్యాలయంలో కమిషనరు బహిరంగ వేలం జరుపబడును. గతంలో షాపు రూములను పాట పాడుకొని మొదటి వాయిదా చెల్లించకపోవడం వలన రద్దు చేసిన లీజుదారులు, లీజుదారు కుటుంబ సభ్యులు ఈ వేలంలో పాల్గొనుటకు అనర్హులు. వేలంనకు సంబంధించిన పూర్తి వివరములు పురపాలకసంఘ నోటీసు బోర్డులో కలవు. బహిరంగ వేలంలో పాల్గొనువారు ధరావత్తు కింద రూ.50,వేలు చెల్లించాలి. సాల్వెన్సీ లేక ప్రాపర్టీ పత్రం నిమిత్తము రూ.2,50,000లు దాఖలు పరచాలి.

జాతీయ గ్రంథాలయవారోత్సవాలు

ప్రజాశక్తి-కోవూరు అర్బన్:కోవూరు ప్రాంతంలోని వైకెఆర్ అండ్‌కె ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిపార్ట్మెంట్ ఆఫ్ లైబ్రరీ సైన్స్ ఆధ్వర్యంలో 55 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభోత్సవ సభ నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిపి లక్ష్మీ ప్రసూన్న విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజల ఉపయోగార్థం అన్ని రకాల పుస్తకాలను ఒక చోట చేర్చి పరిరక్షించే ప్రదేశాన్ని గ్రంథాల యాలు అంటారన్నారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కె. రాంప్రసాద్ మాట్లాడారు. ఈ సం దర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి డాక్టర్ నరమాల. ప్రభాకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు వేగవంతం

ప్రజాశక్తి-నెల్లూరు :జిల్లాలో డిఎంఎఫ్ నిధులతో చేపట్టిన పలు అభివద్ధి పనులను వేగవంతం చేయాలని సంయుక్త కలెక్టర్ శ్రీ రోణంకి కూర్మానాథ్ అది, కారులను ఆదేశించారు.మంగళవారం నగరం లోని జిల్లా పరిషత్ నూతన సమావేశ మందిరంలో సంయుక్త కలెక్టర్ జిల్లా గనుల ఫౌండేషన్ నిధులతో చేపట్టిన పనుల పురోగతిపై సంబంధిత ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీ లతో. సమీక్షా సమావేశం నిర్వహించారు.

కిడ్నీ రాళ్లకు అత్యాధునిక చికిత్స

ప్రజాశక్తి-నెల్లూరు: కిడ్నీలోని రాళ్లను తొలగించేందుకు ఎలాంటి కోత లేకుండా లేజర్ చికిత్స విధానంతో పూర్తిగా నయం చేసే అత్యాధునిక వైద్యం నెల్లూరు అపోలో స్పెషాలిటి ఆస్పత్రిలో అందుబాటులోకి వచ్చిందని హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీరాం సతీష్, సీనియర్ యూరాలజిస్ట్ డాక్టర్ వేదమూర్తి రెడ్డి తెలిపారు. మంగళవారం నగరంలోని అపోలో హాస్పిటల్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ కిడ్నీలో ఉండే రాళ్ల పరిమాణాన్ని బట్టి వాటిని తొలగించేందుకు ఇప్పటి వరకూ కోత ద్వారా శస్త్ర చికిత్స నిర్వహించేవాళ్లన్నారు. ప్రస్తుతం నగరంలోని అపోలో ఆస్పత్రిలో ఎలాంటి కోత లేకుండా అత్యాధునిక లేజర్ చికిత్సను అందుబాటులోకి తీసుకొచ్చామని చెప్పారు. 60 వాట్ల్ థులియం ఫైబర్ లేజర్ (టిఎఫ్ఎల్) పరికరం సహాయంతో ఎండోస్కోపి విధానం ద్వారా రెట్రోగ్రేడ్ ఇంట్రారీనల్ సర్జరీ (ఆర్ఐఆర్ఎస్) కోత లేకుండా కిడ్నీలోని రాళ్లను తొలగించే వైద్యాన్ని అపోలో అందుబాటులోకి తీసుకొచ్చిందని చెప్పారు. ఈ 60 వాట్ల్ థులియం ఫైబర్ లేజర్ (టిఎఫ్ఎల్) పరికరం నెల్లూరు అపోలోలో తప్ప సదరన్ ఆంధ్రప్రదేశ్ లో మరెక్కడా లేదని చెప్పారు. ఈ సందర్భంగా అపోలో హాస్పిటల్ యూరాలజీ విభాగంలో కిడ్నీ స్టోన్ చెకప్‌ను ప్రారంభించినట్లు తెలియజేశారు. రోగులకు అతి తక్కువ ఫీజుతో నిర్ధారణ పరీక్షలు అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. ఈనెల 16వ తేదీ నుంచి డిసెంబర్ 15వ తేదీ వరకూ నెల రోజుల పాటూ కేవలం 999 రూపాయలకే ఈ కిడ్నీ స్టోన్ చెకప్ ను అందిస్తున్నట్లు తెలియజేశారు. ఈ అవకాశాన్ని కిడ్నీలో రాళ్లతో బాధపడే వారు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ శ్రీరాం సతీష్, డాక్టర్ వేదమూర్తి రెడ్డి కోరారు. సమావేశంలో అపోలో ఆస్పత్రి ఆపరేషన్ మేనేజర్ బాలరాజ్, ఇతర వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.



పరికరాన్ని చూపిస్తున్న డాక్టర్లు

పేదలకు కార్పొరేట్ వైద్యమందించాలి

ప్రజాశక్తి-నెల్లూరు

రాష్ట్రంలో ఆరోగ్య శ్రీ పథకాన్ని ప్రవేశపెట్టి పేదలకు కార్పొరేట్ వైద్య సేవలు అందేలా కషి చేసిన ఘనత కీర్తిశేషులు ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డికే దక్కుతుందని మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక మెడికవర్ ఆస్పత్రిలో నిర్మించిన గుండాల పద్మనాభ రెడ్డి ప్లాటినమ్ బ్లాక్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సంధర్భంగా మంత్రి మాట్లాడుతూ, ధనవంతులతో సమానంగా పేద వానికి కార్పొరేట్ ఆస్పత్రుల్లో వైద్య సేవలు అందేలా వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ఆరోగ్య శ్రీ పథకాన్ని ప్రవేశపెట్టడం వల్లనే నేడు నిరుపేదలు ధైర్యంగా భరోసాతో కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్య సేవలు పొందుతున్నారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ప్రజల ఆరోగ్యం పట్ల ఎంతో శ్రద్ధతో ఆరోగ్యశ్రీ పథకాన్ని మరింతగా పటిష్టంగా అమలు చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరోగ్య శ్రీ పథకం ద్వారా సమాజంలో పేదలకు మరింత వైద్య సేవలను అందించాలని మంత్రి శ్రీ గోవర్ధన్ రెడ్డి, ఈ సందర్భంగా మెడికవర్ ఆసుపత్రి యాజమాన్యానికి సూచించారు.అనంతరం మెడికవర్ ఆసుపత్రి ఛైర్మన్ డాక్టర్ అనిల్ కష్ణ మాట్లాడుతూ, 25 బ్రాంచ్ లతో, 5 వేల బెడ్స్‌తో, 11 వేల మంది సిబ్బందితో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్ర మూడు రాష్ట్రాల్లో వైద్య సేవలను అందిస్తున్నట్లు తెలిపారు. అధునాతన వైద్య పరికరాలతో మెడికవర్ ఆసుపత్రి ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో నగర మేయర్ పొట్లూరి స్రవంతి, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, మెడికవర్ ఆసుపత్రి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్లు హరికష్ణ, సుధాకర్ రెడ్డి, కార్పొరేటర్ సుధాకర్, ఆసుపత్రి డాక్టర్స్, సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

పిఎంపి వేణుగోపాల్‌కు పురస్కారం

ప్రజాశక్తి-నెల్లూరు: గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్, నెహ్రూ యువకేంద్ర వారు ప్రతి ఏడాది అందజేసే బెస్ట్ వాలంటరీ ఇన్ సర్వీస్ పురస్కారం 2021-22వ సంవత్సరానికి పిఎంపి జిల్లా అధ్యక్షులు శాఖవరపు వేణుగోపాల్ అందుకున్నారు. నెహ్రూ యువకేంద్రం వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని కస్తూరిబా కళాక్షేత్రంలో జరిగిన కార్యక్రమంలో ఈ పురస్కారాన్ని జెడ్పి సీఈఓ బి.చిరంజీవి ఈప్రశంసా పత్రం అందు కున్నారు. ఈసందర్భంగా వేణుగోపాల్ మాట్లాడుతూ నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ మహేందర్ రెడ్డి, జీవో ఎన్జీవో నోడల్ అధికారి కె.సహదేవయ్య సహకారంతో 2021-22 సంవత్సరంలో పిఎంపి అసోసియేషన్ ద్వారా ఎన్నో సమాజ సేవ, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, ఉచిత వైద్య శిబిరాలు, ఆరోగ్యంపై అవగాహన కల్పించినందుకు గుర్తుగా ప్రభుత్వం ప్రశంసా పత్రం అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో నెహ్రు యువ కేంద్ర కోఆర్డినేటర్ ఎ.మహేంద్ర రెడ్డి, కె.సహదేవయ్య, జయప్రకాష్, దయాశంకర్ పాల్గొన్నారు.



పురస్కారం అందజేస్తున్న దృశ్యం

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మృతి

- 13మందికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-కావలి : నాయుడుపేటకు కూలి పనులకు పోయి తిరిగి మినీలారీలో స్వగ్రామం వెళుతున్న క్రమంలో కావలి తుమ్మలపెంట ఫ్లై ఓవర్ బ్రిడ్జి వద్ద మంగళవారం తెల్లవారు జామున 2.30 గంటలకు వాహనం ఆపి కిందకు దిగగా గుర్తు తెలియని వాహనం వెనుకనుంచి వచ్చి ఢీకొంది. ఈ ఘటనలో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే చెందారు. 13మంది కూలీల వరకు గాయాలపాలయ్యారు. పోలీసుల వివరాల మేరకు జీవనోపాధి నిమిత్తం పనులకు పోయి డ్రైవర్ గిరిబాబుతో కలసి సొంతూరైన బాపట్ల జిల్లా, పరుచూరు మండలం, చెరుకూరు గ్రామానికి చెందిన సుమారు 20 మందితో కలిసి పోతుండగా మార్గం మధ్యలో తుమ్మలపెంట ఫ్లైఓవర్ బ్రిడ్జి సమీపంలో ఆపి కాలకృత్యాలకు దిగగా వెనుకగా వచ్చిన గుర్తు తెలియని వాహన ఢీకొంది. ఈ ప్రమాదంలో కొండముది ఆదాము (35), దగ్గుమల్లి యాకోబు అనే ఇద్దరు కూలీలు అక్కడి కక్కడే మృతి చెందారు. మరో 13మంది కూలీలు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారందరినీ కావలి ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు. సదరు ప్రమాదంలో కొండముది జ్యోతి, సారమ్మ, బల్లాపల్లి దావీదు, బల్లాపల్లి పరిశుద్ధ, దాసరి పాప, దాసరి పోలయ్య, కనపర్తి బుల్లెమ్మ, చీకటి రత్నకుమారి, కొండమోది లూథియాను అనువారికి రక్త గాయాలయ్యాయి. కొండమోది ఆదాం దగ్గుమల్లీ యాకోబ్ అనువారికి బలమైన దెబ్బలు తగిలి అక్కడికక్కడే చనిపోయినారు. రిపోర్టు మేరకు కావలి రూరల్ ఎస్ఐ వెంకట్రావు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

మద్యం షాపుల్లో తనిఖీలు

ప్రజాశక్తి-సీతారామపురం : జిల్లా ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆదేశాల మేరకు నెల్లూరు ఇఎస్ స్క్వాడ్ సబ్ ఇన్‌స్పెక్టర్ షేక్.మహబూబ్ బాషా మంగళవారం రెండు ప్రభుత్వ మద్యం దుకాణాలలో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ మేరకు రికార్డులను, మద్యం బాటిళ్లను, నగదును పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మద్యం దుకాణాల్లో అమ్మకాలు జరిపిన నగదును మరుసటి రోజు క్రమం తప్పకుండా సక్రమంగా బ్యాంకులో జమ చేయాలన్నారు. బ్యాంకులో జమ చేసిన నగదు రసీదులను క్షుణ్ణంగా పరిశీలించామన్నారు. ప్రభుత్వం నిర్ధేశించిన సమయం ప్రకారం షాపులను నిర్వహించాలన్నారు. ఆయనవెంట సిబ్బంది ఎన్.మురళీకృష్ణ, ఎం.పద్మయ్య, విపి.రత్నం ఉన్నారు.

విద్యార్థులకు కంటి పరీక్షలు

ప్రజాశక్తి-ఉదయగిరి : మండల పరిధిలోని అప్పసముద్రం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మంగళవారం నేషనల్ పర్ కంట్రోల్ ఆఫ్ బ్లైండ్‌నెస్ దశ్య బలహీనత పరీక్షలను ప్రభుత్వ వైద్యులు ఎన్.కోటేశ్వరరావు నిర్వహించారు. అత్యున్నత చదువుతోపాటు విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఎస్‌డిజిపై వలంటీర్లకు అవగాహన

ప్రజాశక్తి-సీతారామపురం : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ సంక్షేమ పథకాలు ప్రభుత్వ సర్వీసులను ప్రజలకు అందిస్తూ స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలను 2030వ సంవత్సరంలోపు సాధించే దిశగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫస్ట్ ప్లాన్ ఆఫ్ యాక్షన్‌లో భాగంగా మారంరెడ్డిపల్లి సచివాలయంలోని వాలంటీర్లకు పంచాయతీ కార్యదర్శులు షేక్.ఖాదర్ పాషా, గోవర్ధన్ రెడ్డి పర్యవేక్షణలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అక్టోబర్‌లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభమైన ఫస్ట్ ప్లాన్ ఆఫ్ యాక్షన్‌లో భాగంగా లైన్, మోడల్ డిపార్ట్‌మెంట్లపై వాలంటీర్లకు అవగాహన కల్పిస్తున్నామన్నారు.

జెడ్‌పి పాఠశాలలో బాలల దినోత్సవం

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం బాలల దినోత్సవ వారోత్సవాన్ని హెడ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు టి.దొరబాబు అధ్యక్షత నిర్వహించగా ముఖ్య అతిథులుగా ఎస్ఐ షేక్.సుభాని, చైతన్య జ్యోతి ఎన్‌జిఒ చైల్డ్ లైన్ డైరెక్టర్ శ్రీనివాసరావు నెల్లూరు, ఎంపిడిఒ కార్యాలయ ఎఒ శ్రీనివాసరావు పాల్గొన్నారు. పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎస్ఐ సుభాని చేతులమీదుగా ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది టీవీ సురేష్, సిహెచ్ సురేష్, షేక్ జిలాని బాషా, హెడ్స్ స్వచ్ఛంద సంస్థ ఆర్గనైజర్ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌టిసి బస్టాండ్‌లో డిఎస్‌పి పరిశీలన

ప్రజాశక్తి-కావలి: నూతనంగా బాధ్యతలు చేపట్టిన డిఎస్‌పి ఎం.వెంకటరమణ మంగళవారం కావలి ఆర్‌టిసి బస్టాండ్‌లో తనిఖీ చేసి, డిపో అధికారులకు పలు భద్రతాసూచనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తక్షణమే బస్టాండ్ ప్రాంగణంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఇప్పటికే ఏర్పాటు చేసి ఉన్న కెమెరాల పనితీరును ఆయన పరిశీలించారు. డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు మాట్లాడుతూ బస్టాండ్ ఆవరణలో నేరాల నియంత్రణకు డిఎస్‌పి తీసుకుంటున్న చర్యలను అభినందించారు. ఈ విషయంలో పోలీసు వారికి తమ పూర్తి సహకారం అందిస్తామన్నారు. అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) కెవిఆర్ బాబు, సీనియర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఎం.రామకృష్ణ, పవన్, డి.వెంకటస్వామి, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్‌లు డి.రవిప్రకాశ్, ఎస్‌కె. ఎం.మస్తాన్ పాల్గొన్నారు.

డి.ఆర్. పేరుపై అవార్డు హర్షణీయం

ప్రజాశక్తి-కావలి : తన బాల్యం, విద్యాభ్యాసం, ఉద్యోగం అన్నీ కావలి విశ్వోదయ విద్యా సంస్థల్లోనే జరిగాయని, అందుకు కారకులైన కావలి విశ్వోదయ ప్రధాత డాక్టర్ దొడ్ల రామచంద్రారెడ్డి (డి.ఆర్.) పేరుపై తనకు గౌరవించడం ఈ అవార్డు తనకు మహదానందమని ప్రముఖ మానవ హక్కుల నేత ప్రొఫెసర్ హరగోపాల్ పేర్కొన్నారు. సోమవారం రాత్రి జవహర్ భారతి కళాశాల ఆవరణలోని ఎం.ఎం. హాలులో "విశ్వోదయ అవార్డు ఫర్ విశిష్టత్వం" సందర్భంగా ప్రొఫెసర్ జి.హరగోపాల్‌కు డి.ఆర్. విశ్వోదయ లైఫ్ అచీవ్‌మెంట్ అవార్డును విశ్వోదయ యాజమాన్యం, రూ.25వేల చెక్కును కావలి ఎం.ఎల్.ఎ. రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అందజేశారు. ప్రముఖ పత్రికా సంపాదకులు కె.రామచంద్ర మూర్తి, విశ్వోదయ విద్యా సంస్థల రెక్టర్ దొడ్ల వినయ్ కుమార్ రెడ్డి, ఆయన సతీమణి ఆదిలక్ష్మి, జవహర్ భారతి కరెస్పాండెంట్ వి.సుధాకర్‌రెడ్డి, జనార్దన్ కళాశాల ప్రిన్సిపాల్, విశ్వోదయ బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్.దాశరథి చౌదరి, విశ్రాంత జె.బి.ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కోటిలింగం, విట్స్ కళాశాల ప్రిన్సిపాల్ దత్తాత్రేయ తదితరులున్నారు.

నాణ్యతతో పనులు పూర్తి చేయాలి

ప్రజాశక్తి-ఉదయగిరి : నాణ్యతను పాటిస్తూ సకాలంలో పనులను పూర్తి చేయాలని మండల విద్యాశాఖ అధికారి షేక్ మస్తాన్ వలీ సూచించారు. మంగళవారం మండల పరిధిలోని వెంగళాయ నగర్ జిల్లా ఉన్నత పాఠశాలలో జరుగుతున్న మనబడి నాడు-నేడు ఫేస్-2లో నూతన టాయిలెట్స్ అదనపు తరగతి గదుల నిర్మాణాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకంలో విద్యార్థులకు అందజేస్తున్న గుడ్ల నాణ్యతను పరిశీలించి విద్యార్థుల పాఠనా సామర్థ్యాలను ప్రత్యేకంగా పరిశీలించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు షేక్ నూర్జహాన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డిఎస్‌పిని కలిసిన జనసేన నాయకులు

ప్రజాశక్తి-కావలి : కావలిలో నూతన డిఎస్‌పిగా బాధ్యతలు చేపట్టిన ఎం.వెంకటరమణను మంగళవారం మర్యాదపూర్వకంగా జనసేన కావలి నియోజకవర్గ ఇన్‌ఛార్జి అళహరి సుధాకర్ కలిసి శాలువాతో సన్మానించారు. అభినందనలు తెలిపి, కావలిలో శాంతిభద్రతలను కాపాడాలన్నారు. జిల్లా కార్యదర్శి వెంకటసుబ్బ య్య, కో-ఆర్డినేటర్ సుధీర్, శంకరయ్య, రజనికుమర్, వర్మనాయుడు తదితర నాయకులు పాల్గొన్నారు.

దళితుల దీక్షను తొలగించడం హేయం

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్

చేజర్ల మండలం పెళ్లేరు గ్రామ దళితులు చేస్తున్న దీక్షను తొలగించడం హేయమైన చర్య అని సిపిఎం పట్టణ కార్యదర్శి డేవిడ్‌రాజు పేర్కొన్నారు. మంగళవారం సిపిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత 20 రోజుల నుండి ఆర్‌డిఒ కార్యాలయం ఎదుట చేజర్ల మండలం పెళ్లేరు దళితులు ప్రజాస్వామ్య పద్ధతిలో చేస్తున్న దీక్షను ఆ శిబిరాన్ని పోలీసుల ద్వారా తొలగించడం హేయమైన చర్యగా తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. దళితుల ఆవేదనకు నివృత్తి చేయకుండా ఈ రకమైన చర్యలు పాల్పడడం అప్రజాస్వామికమని సిపిఎం పార్టీగా తాము భావిస్తున్నామన్నారు. పెన్నా పరివాహక ప్రాంతం భూ దోపిడీని ప్రజలకు వివరించకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించకుండా అధికారుల పాలకవర్గానికి కొమ్ము కాయడం అనేది సిగ్గుచేటు అని తెలియజేశారు. పేదల భూమి పేదలకు వచ్చేవరకు వాళ్లకు మద్దతుగా ఉండి ఉద్యమాన్ని ముందుకు తీసుకు వెళ్తామని తాము సిద్ధంగా ఉన్నామన్నారు. అధికారులు ఇప్పటికైనా అక్కడ ఉన్న వాస్తవ పరిస్థితులను ప్రజలకు వివరించాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ సంధాని మాట్లాడుతూ పెళ్లేరు గ్రామంలో పెన్నా పరివాహ ప్రాంతంలో సాగుబడి చేసుకుంటున్న దళిత రైతులు వాళ్ల భూములో ఆక్రమణలకు గురైందని, వారి భూముల్లో భూస్వాములు ఆక్రమించుకున్నారన్నారు. తమ భూమిని తమకు ఇప్పించండి మహాప్రభో అంటూ గత 20 రోజుల నుండి వివిధ రూపాలలో దీక్షలు చేపడుతున్నారని తెలిపారు. ఎంతో కొంత సమస్యలు పరిష్కారం అవుతాయని ఆశపడుతున్న సమయంలో మంగళవారం పోలీసుల యంత్రం వారి పద్ధతుల్లో దీక్ష శిబిరాన్ని తొలగించడం దౌర్జన్యంగా దళిత రైతులను పోలీసు వాహనాల్లో వేసుకొని పోలీస్ స్టేషన్‌కు వెళ్లి తీసుకువెళ్లి అరెస్టు చేయడం చాలా శోచనీయమన్నారు. ఈ నియోజకవర్గ ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆర్‌డిఒతో మాట్లాడి వారి న్యాయమైన పోరాటానికి పరిష్కరించాలని చెప్పి ఉంటే ఇవాళ దళిత రైతుల అరెస్టులు అయ్యేవారు కాదని, సిపిఎం తరపున తాము భావిస్తున్నామన్నారు. భవిష్యత్తులో పెళ్లేరు గ్రామ దళిత రైతులకు కమ్యూనిస్టు పార్టీ మద్దతుగా ఉంటుందని వాళ్ల భూములు వాళ్ల స్వాధీనమయ్యే వరకు వారికి మద్దతుగా ఉంటామని తెలియజేశారు. కార్యక్రమంలో. ఐద్వా మండల కన్వీనర్ గుల్జార్ బేగం, ఎస్ఎఫ్ఐ నాయకులు బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

పోలీసుల అరెస్టు దుర్మార్గం : జనసేన

ప్రజాశక్తి - ఆత్మకూరు అర్బన్ : పెళ్లేరు గ్రామానికి చెందిన దళిత రైతులు గత 22 రోజులుగా చేస్తున్న దీక్షకు మద్దతు తెలిపిన జనసేన నాయకుల అరెస్టు దుర్మార్గమని నాయకులు పేర్కొన్నారు. మంగళవారం ఆ దీక్షకు మద్దతుగా ఆత్మకూరు జనసేన పార్టీ ఇన్‌ఛార్జి నలిశెట్టి శ్రీధర్ ఆధ్వర్యంలో జనసేన నాయకులు పాల్గొన్నారని తెలిపారు. దీక్షలో పాల్గొన్న ఆత్మకూరు ఇన్‌ఛార్జి నలిశెట్టి శ్రీధర్, జనసేన నాయకులను పోలీసులు అరెస్టు చేసి తదుపరి విడుదల చేశారు. కార్యక్రమంలో నాయకులు వంశీ, చంద్ర, భాను, అనిల్, హరీష్, ఆనంద్, తదితరులున్నారు.

సచివాలయంలో అపరిమిత సేవలు అందించాలి

ప్రజాశక్తి-కొడవలూరు

కొడవలూరు సచివాలయాల్లో పరిమిత సేవలే అందిస్తున్నారని, కానీ ప్రభుత్వం కల్పిస్తున్న అన్నీ రకాల సేవలు అందించాలని జెసి రోణంకి కూర్మనాథ్ ఆదేశించారు. మండలంలోని గౌతమ్‌నగర్ సచివాలయాన్ని మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సచివాలయంలో అందిస్తున్న సేవలను పరిశీలించారు. అనంతరం సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ సాధారణంగా అత్యవసరమైన సేవలనే ఎక్కువగా సచివాలయాల ద్వారా అందిస్తున్నట్లు తెలిపారు. కానీ ప్రభుత్వం అనేక రకాల సేవలందించాలని ఆదేశించి ఉందని గుర్తు చేశారు. ఆ సేవలన్నీ ప్రజలు వినియోగించుకొనేలా చేయాల్సిన బాధ్యత సిబ్బంది పైనే ఉందని స్పష్టం చేశారు. అదేవిధంగా రీసర్వే అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం నిర్వహిస్తోందని తెలిపారు. దీనిని సకాలంలో పూర్తి చేయాల్సిన బాధ్యత రెవెన్యూ సిబ్బందిపై ఉందన్నారు. సమగ్రంగా సకాలంలో పూర్తి చేయకుంటే సంబంధింత అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఆయనవెంట తహశీల్దారు రమాదేవి, ఆర్ఎస్ఐ గున్నం మల్లికార్జున, విఆర్ఒ సుమంత్, సచివాలయ సిబ్బంది ఉన్నారు.



వరి నారుమళ్లు పరిశీలన

ప్రజాశక్తి-బిట్రగుంట

నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలంలోని ముంగు మూరు, జువ్వలదిన్నె, ఎస్‌విపాలెంలో వేసిన వరి నారుమళ్లను నెల్లూరు విజ్ఞాన కేంద్రం, ఏరువాక శాస్త్రవేత్తల బృందం డాక్టర్ జి ఎల్ శివ జ్యోతి, ఎం సి ఓబయ్య, డి విజయ్ కుమార్, మాలిక్, కె.కిరణ్ కుమార్‌రెడ్డి మంగళవారం ప రిశీలించారు. ఈ సందర్భంగా వారు రైతులతో సమస్యలపై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు వరి నారుమళ్లు నీట మునిగాయని, పొలాల్లో ఉన్న నీటిని వీలైనంత త్వరగా బయటకు పంపించాలని, రైతులకు సూచించామన్నారు. ప్రతి సెంటు నారు మడికి 1/2 కేజీ యూరియా వెయ్యాలని, ఒక కేజీ కార్బడీజిమ్ ఒక లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలని రైతులకు తెలియజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారిణి విజయలక్ష్మి, రైతులు, తదితరులున్నారు.



ప్రజాసంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించడమే ముఖ్య లక్ష్యంగా వైసిపి ప్రభుత్వ లక్ష్యమని కోవూరు ఎంఎల్ఎ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని కొరుటూరు గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఇంటింటికీ పర్యటించి ప్రభుత్వం ద్వారా వారి కుటుంబాలకు అందుతున్న సంక్షేమ లబ్ధి వివరాల కరపత్రాలను అందజేసి ప్రభుత్వ తీరుపై ప్రజల స్పందన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో ప్రజలకు సక్రమంగా అందుతున్నాయా లేదా అని పరిశీలించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ లబ్ధి అందించడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. వైసిపి మండల కన్వీనర్, కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ మావులూరు శ్రీనివాసులురెడ్డి, డివిఎడిపి చైర్మన్ గొల్లపల్లి విజయ్‌కుమార్ యాదవ్, యువనేత దువ్వూరు కళ్యాణ్‌రెడ్డి, జెడ్‌పి వైస్ చైర్మన్ శ్రీహరికోట జయలక్ష్మి, గ్రామ సర్పంచ్ పామంజి కృష్ణవేణి, ఎంపిటిసి శ్రీనివాసుల రెడ్డి, ఎస్‌కె షబ్బీర్, తుమ్మల ప్రసాద్, పామంజి శ్రీనివాసులు, ఎస్.కె.ఖాజా రహంతుల్లా, తదితరులు పాల్గొన్నారు.





కలిగిరి : ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అన్ని వర్గాల ప్రజల ఆర్థికాభివృద్ధికి సోపానాలు అని ఉదయగిరి ఎంఎల్ఎ మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. గడప గడపకు మన ప్రభుత్వంలో భాగంగా ఎంఎల్ఎ చంద్రశేఖర్ రెడ్డి మంగళవారం నియోజకవర్గ వైసిపి ప్రచార కార్యదర్శి శాంతికుమార్‌తో కలిసి మండలంలోని ఎరుకలరెడ్డి పాలెంలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా మేకపాటి గ్రామంలోని గడప గడపకు తిరుగుతూ ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు సమగ్రంగా వివరిస్తూ సంక్షేమ పథకాలకు సంబంధించిన కరపత్రాలను ఇంటింటికి అందజేశారు. అంతేకాక పరిష్కారం కాని సమస్యలు ఏమైనా ఉన్నాయా... అని ప్రజలను అడిగి తెలుసుకుంటూ తన దృష్టికి వచ్చిన వాటిని సత్వరమే పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యులు పాలూరు మాల్యాద్రిరెడ్డి, వైసిపి మండల కన్వీనర్ కాటం రవీంద్రారెడ్డి, సొసైటీ చైర్మన్ ములక శ్రీనివాసులురెడ్డి, వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులు, గ్రామ సచివాలయాల ప్రతినిధులు, వాలంటీర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


వ్య.కా.సం. ఆధ్వర్యంలో తహశీల్దారు కార్యాలయం ఎదుట నిరసన చేపడుతున్న పేదలు

మిగులు భూములు పేదలకు పంపిణీ చేయాలి

ప్రజాశక్తి-నెల్లూరు

మనుబోలు మండలం, కాగితలపూరు గ్రామంలో గత 30 సంత్సరాలుగా పేదలు సాగు చేసుకుంటున్న ప్రభుత్వ మిగులు భూముల కు సంబంధించి పేదలకు పట్టాలు ఇవ్వాలని వ్యవసాయ కార్మికసంఘం ఆధ్వర్యంలో తహశీల్దారు కార్యాలయం ఎదుటట ధర్నా నిర్వహించారు. మంగళవారం చేపట్టిన ధర్నా కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జొన్నలగడ్డ వెంకమరాజు, మంగల పుల్లయ్య మాట్లాడుతూ పేదలు చెట్టు పుట్ట కొట్టి చదును చేసుకొని 20 సంత్సరాలగా సాగు చేసుకుంటుంటే ఇప్పడు అభూములు మావి అంటూ భూస్వాములు ముందుకు రావడం దారుణమన్నారు. అంతేకాకుండా అధికారులను లోబరుచుకొని పేదలను అభూములనుంది దూరం చేయాలని కుట్రలు చేస్తున్నారన్నారు. ఈ సమస్యను మంత్రి దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన మంత్రి వెంటనే అభూములను సర్వేచేయించి సాగులో ఉన్నపేదలకు హక్కు కల్పించే విదంగా చర్యలు తీసుకోవాలని తహశీల్దార్‌ను కోరారన్నారు. తహశీల్దార్ ఇప్పటి వరకు స్పందించకపోవడం దుర్మార్గమన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అభూములకు పేదలకు హక్కులు కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. లేనిపక్షంలో భూములు సాధించే వరకు పోరాటం ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి టి.దేవదానం, కాగితలపూరు నాయకులు మాసు రామయ్య, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



ఉపరాష్ట్రపతి విందులో బిఎంఆర్

ప్రజాశక్తి-కావలి

ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్ సోమవారం రాత్రి న్యూ ఢిల్లీలో ఇచ్చిన ఆత్మీయవిందులో రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు పాల్గొన్నారు. పార్లమెంటు శీతాకాల సమావేశాలు త్వరలో ప్రారంభం కానున్న నేపథ్యంలో ఉపరాష్ట్రపతి రాజ్యసభ సభ్యులందరినీ విడతలవారీగా కలుస్తూ, వారి సమాచారం తెలుసుకుంటున్నారు. అందులో భాగంగా బిఎంఆర్‌ను విందుకు ఆహ్వానించిన సందర్భంలో ఉపరాష్ట్రపతిని కలిశారు.

వాలంటీర్లకు శిక్షణ తరగతులు

ప్రజాశక్తి-కలిగిరి : మండలంలోని నాగసముద్రం సచివాలయంలో సుస్థిరాభివృద్ధి లక్ష్యాలపై హోల్డ్ సర్వేపై వాలంటీర్స్‌కు మంగళవారం శిక్షణా కార్యక్రమాన్ని విస్తరణ అధికారి వి.మధు ఆధ్వర్యంలో నిర్వహించారు. సర్వేలో ప్రభుత్వ పథకాలు, విద్యా సమాచారం, ఆరోగ్య సమాచారం, మహిళా భద్రత, హౌస్ హోల్డ్ మ్యాపింగ్, మ్యారేజ్ ధ్రువీకరణ పత్రాలపై శిక్షణ చేపట్టి, సచివాలయం సిబ్బంది, వాలంటీర్స్ ద్వారా ఈ సర్వే జరిగేలా సూచనలు చేశారు. సర్పంచ్ డి.శ్రీనివాసులు, సెక్రటరీ మల్లికార్జున, వెల్ఫేర్‌అసిస్టెంట్ అజయ్ పాల్గొన్నారు.

బిర్సా ముండాకు ఘన నివాళులు

ప్రజాశక్తి-మర్రిపాడు

ఆదివాసి గిరిజన రైతు నాయకుడు, భారత స్వాతంత్ర్య సమరయోధుడు బిర్సా ముండా జయంతి సందర్భంగా మంగళవారం జెండా ఆవిష్కరించి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలి వెంగయ్య పాల్గొని మాట్లాడుతూ ఆదివాసి గిరిజనుల ఆత్మగౌరవం కోసం, వారి హక్కుల కోసం పోరాడుతూ చిన్న వయస్సులో ప్రాణ త్యాగం చేసిన ముండా స్వాతంత్ర్య పోరాట చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని కొనియాడారు. ఆయన గిరిజనులకు భూములు కావాలని అనేక ఉద్యమాలు చేశారన్నారు. ఢిల్లీలో జరిగిన రైతు ఉద్యమాలను పురస్కరించుకొని వాటి అనుభవాలను అనుసరించి కొత్త తీర్మానాలను చేసుకొనేందుకు డిసెంబర్ 13 నుండి 16 వరకు కేరళలోని త్రిసూర్‌లో 35వ అఖిలభారత కిసాన్ రైతు మహాసభలు జరుగుతాయని తెలిపారు. గత మహాసభలో విషయాలను చర్చించి తదనంతరం రైతాంగానికి ఏ కార్యక్రమాలు చేయాలో మహాసభలలో తీర్మానించడం జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో చేసిన వాగ్దానాలను చేయలేమని చెప్పారన్నారు. రైతు నల్ల చట్టాలను మళ్లీ ప్రవేశ పెట్టేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందని పేర్కొన్నారు. అలాగే ఎంఎస్ స్వామినాథన్ సిఫార్సు ప్రకారం రైతులకు మద్దతు ధర గ్యారంటీ చట్టం చేయాలని, దేశ వ్యాప్తంగా రైతులకు ఇచ్చే ఉచిత విద్యుత్‌ను కొనసాగించాలని డిమాండ్ చేశారు. కేంద్రం ఒత్తిళ్లకు రాష్ట్ర ప్రభుత్వం మోటార్లకు మీటర్లు అమర్చేందు ప్రయత్నిస్తుందని శ్రీకాకులంలో 36వేల మోటార్లకు మీటర్లు పెట్టారని తెలిపారు. మోటార్లకు మీటర్లు పెడితే రైతుల మెడలకు ఉరితాళ్లు బిగించినట్లేనని అలాంటి చట్టాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. మండల కార్యదర్శి రహంతుల్లా, సిపిఐ నాయకులు నారాయణ పాల్గొన్నారు.


జెండా ఆవిష్కరణ చేస్తున్న నాయకులు

గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

విద్యార్థుల లక్ష్య సాధనకు గ్రంథాలయం ఎంతగానో ఉపయోగపడుతుందని ఆత్మకూరు గ్రంథాలయ ఇన్‌ఛార్జి శ్రీనివాసరాజు తెలిపారు. మంగళవారం జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ఆత్మకూరు శాఖా గ్రంథాలయంలో గొప్ప పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ ప్రదర్శనకు గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జూనియర్ కళాశాల ఇంగ్లీష్ లెక్చరర్ కె.హజరత్తయ్య, కనుపూరుపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనిల్‌కుమార్, లైబ్రరీ ఇన్‌ఛార్జి శ్రీనివాసరాజు మాట్లాడారు. ఈ పుస్తక ప్రదర్శన 20వ తేదీ వరకు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో పాఠకులతో పాటు లైబ్రరీ రికార్డ్ అసిస్టెంట్ తనుజా, తదితరులు పాల్గొన్నారు.

గురుకులంలో పాతసామగ్రి వేలం

ప్రజాశక్తి-ఉదయగిరి

ఆంధ్రప్రదేశ్ గురుకుల బాలుర గండిపాలెం పాఠశాలలో మంగళవారం జరిగిన పాతసామగ్రి వేలంలో వంట ఇనుప వస్తువులను రూ.లక్ష 72వేలకు పాటను చిన్న మౌలాలి సొంతం చేసుకున్నారని ప్రిన్సిపాల్ జి.మురళీకృష్ణ వెల్లడించారు. ఈ వేలంను ఎంఇఒ షేక్ మస్తాన్ వలీ, ప్రిన్సిపాల్ జి.మురళీకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా పాఠశాలలో వాడుకలో లేని పాతసామాన్లు వంట పాత్రలు, పాత ఇనుప మిషను, టేబుల్స్, కుర్చీల వేలంను నిర్వహించామన్నారు. ఈ వేలంకు 16 మంది పోటీలో పాల్గొనగా అందులో తోటల చెరువుపల్లి గ్రామానికి చెందిన షేక్ చిన్నమౌళి వేలంలో వంట సామాన్లు రూ.94000, ఇనుప వస్తువులను రూ.78000 సొంతం చేసుకున్నారని తెలిపారు. పేరెంట్స్ కమిటీ చైర్మన్ గోపికృష్ణ, కన్వీనర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణను ఆపాలి

ప్రజాశక్తి-బిట్రగుంట

కేంద్ర ప్రభుత్వం వైజాగ్ స్టీల్ ప్లాంట్‌పై తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని మండల సిపిఎం కార్యదర్శి తుమ్మల వెంకయ్య పేర్కొన్నారు. ఇబ్రహీంపేట సిపిఎం కార్యాలయంలో మంగళవారం సమావేశం నిర్వహించి వారు మాట్లాడారు. విశాఖపట్నంలో జరిగిన సభలో నరేంద్ర మోడీకి జగన్మోహన్ రెడ్డి, పవన్ కళ్యాణ్‌ను తొత్తులుగా మారారని దుయ్యబట్టారు. విభజన హామీలపై కేంద్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను మరిచిందని విమర్శించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి తొత్తుగా మారారని, ప్రధానమంత్రి జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్‌తో అర్ధగంటసేపు మాట్లాడిన, విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ విభజన హామీలపై మాట్లాడకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. పదవులను కాపాడుకునేందుకే చూస్తున్నారే తప్ప రాష్ట్ర ప్రయోజనాల గురించి ఏ ఒక్క పార్టీ కూడా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడం లేదని, దీనిని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు తీవ్రంగా ఖండిస్తుందన్నారు. మండల సిఐటియు కార్యదర్శి చల్ల నరహరి, మండల నాయకులు పొట్లూరి శ్రీనివాసులు, ఎస్.కె.అన్వర్‌బాషా, తదితరులున్నారు.



పుస్తక ప్రదర్శన ప్రారంభం

ప్రజాశక్తి-సంగం : సంగం శాఖా గ్రంథాలయంలో మంగళవారం పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేసి ప్రభుత్వ వైద్యులు శ్రీనివాసరెడ్డి, వెటర్నరీ వైద్యులు సురేష్, గ్రామ పెద్దలు కంటాభత్తిన రవీందర్ రెడ్డిని ఆహ్వానించి పుస్తక ప్రదర్శన ప్రారంభించారు. కార్యక్రమానికి సంగం ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు తిరుపతయ్య, వికాస్ పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాసులు హాజరయ్యారు. పాఠశాల విద్యార్థులు హాజరై పుస్తక ప్రదర్శనను తిలకించారు. కార్యక్రమానికి సహకరించిన వారందరికీ మీడియా మిత్రులకు లైబ్రేరియన్ ధన్యవాదాలు తెలియజేశారు.

సూపర్ స్టార్ కృష్ణకు ఘన నివాళులు

ప్రజాశక్తి-నెల్లూరు : తెలుగు సినిమా రంగంలో అగ్రనటుల ఒకరు అయిన కృష్ణ మతికి జెట్టి శేషారెడ్డి విజ్ఞానకేంద్రం సాంస్కృతిక కమిటీ ఘన నివాళి అర్పించింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కళాకారుడు మంగలపుల్లయ్య, డాక్టర్ జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రం సభ్యులు మాట్లాడుతూ సూపర్ స్టార్ కృష్ణ ప్రజానాట్యమండలి కళాకారుడుగా డాక్టర్ గరికపాటి రాజారావు శిష్యుడిగా పనిచేసి తరువాత సినిమారంగంలో ప్రవేశించి ఎన్నో విప్లవాత్మక చిత్రాల్లో నటించి నిర్మించి మంచి మనిషిగా గుర్తింపు పొందారన్నారు. అటువంటి పేరుతెచ్చుకున్న నటుడు హీరో కృష్ణ మృతికి ఆయన కుటుంబానికి సంతాపం తెలియజేశారు.

ప్రజాశక్తి - ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు పురపాలక పరిధిలోని మున్సిపల్ బస్టాండ్ సెంటర్‌లో సూపర్‌స్టార్ కృష్ణ ఫ్యాన్స్ అధ్యక్షుడు సయ్యద్ జమీర్‌బాషా ఆధ్వర్యంలో ఆయన అకాల మరణానికి చింతిస్తూ శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా సయ్యద్ జమీర్ మాట్లాడుతూ తెలుగు సినిమా నటుడు, దర్శకుడు, నిర్మాత కృష్ణ 1970లో తెలుగు సినిమా హీరోగా ప్రజాధరణ సాధించి సూపర్ స్టార్‌గా ప్రఖ్యాతి పొందాడని తెలియజేశారు. వైస్‌చైర్మన్ షేక్ సర్దార్, వైసిపి నాయకులు ఇందూరు వెంకటరమణారెడ్డి, బిజెపి నాయకులు కుడుముల సుధాకర్ రెడ్డి, వైసిపి పట్టణ యూత్ అధ్యక్షుడు వీరపురెడ్డి సుదర్శన్ రెడ్డి, తదితరులున్నారు.

సినీహీరో కృష్ణకు విపిఆర్ సంతాపం

ప్రజాశక్తి-నెల్లూరు : తెలుగు సినీ నటులు సూపర్ స్టార్ కృష్ణ మృతికి మంగళవారం రాజ్యసభ సభ్యులు, వైసిపి జిల్లా అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సంతాపం ప్రకటించారు. తెలుగు సినీ నటులు సూపర్ స్టార్ కృష్ణ మరణం బాధాకరమని తెలియజేశారు. పాతతరం అగ్రనటుల్లో ఒకరైన కృష్ణ దాదాపు 350కు పైగా చిత్రాలలో నటించడమే కాకుండా దర్శకునిగా, నిర్మాతగా కూడా పలు చిత్రాల నిర్మాణంలో భాగస్వాములయ్యారన్నారు. ఎంపిగానూ పనిచేసి ప్రజలకు సేవ చేసిన గొప్ప వ్యక్తి కృష్ణ అని కొనియాడారు.